# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
18 ఏప్రిల్
2026


# కోటి ఆశల కో..ఆప్షన్..! ఎవరి..కో..!?

సిట్టింగ్ కౌన్సిలర్ల సీటు త్యాగం ఒకరిదైతే..

పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవ చేస్తున్నాం మాకెందుకు ఇవ్వరు అని మరికొందరు..!?

కౌన్సిలర్ టికెట్ పొంది ఓడిపోయిన వారు కూడా..

మాకు కావాలి అనడంతో ఇరకాటంలో అధిష్టానం

కో ఆప్షన్ వాయిదా





**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 17, (నినాదం):** రాజకీయంగా పదవి వ్యామోహాలు రుచి చూసిన ప్రతి ఒక్కరికి పదవి దాని విలువ ఏంటో తెలుసు, అది కాస్త దక్కకపోయేసరికి ఎంతో విలవిలలాడుతారు ఎందుకంటే ఐదు సంవత్సరాలు ఖాళీగానే ఉండవలసి వస్తుందనే భావంతో ఏదో ఒక పదవి సాధించుకుని తీరుదామని ఉత్సాహంతో ఉంటారు. నారాయణ పేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మక్తల్ మద్దూర్ కోస్గి మున్సిపాలిటీలలో కో ఆప్షన్ ఎన్నికలు పూర్తయి అట్టి మున్సిపాలిటీలలో పరిపాలన ప్రశాంతంగా కొనసాగుతూ ఉంటే నారాయణపేట మున్సి పాలిటీలో పితలాటకాలు మొదలయ్యాయి. చైర్మన్ ఎన్నిక నుండి కోఆప్షన్ లను ఎన్నుకునేంతవరకు పేట మున్సిపల్ లో గందరగోళ పరిస్థితి నెలకొని ఉంది. మున్సిపాలిటీలో అస్పష్టత, అనిచ్చితి, ఆందోళనలు ఎందుకు జరుగుతున్నాయో తెలియక రాజకీయ విశ్లేషకులు సైతం తలలు పట్టుకుంటున్నారు. దీనంతటిని తరిచి చూస్తే గత సిట్టింగ్ కౌన్సిలర్లు వారి టికెట్ ను త్యాగం చేసి పెద్దల మాటకు కట్టుబడి ఏదో ఒక ఆప్షన్ మాకు ఇవ్వకపోతారా అనే కోణంలో ఉన్నప్పటికీ, ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలు చేస్తూ వస్తున్నాం కో ఆప్షన్ కి మాకు అర్హత లేదా అంటూ ఇంకొందరు బిజెపి అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదంతా ఒక విధంగా ఉంటే కౌన్సిలర్ టికెట్లు ఆశించి ఓడిపోయిన వ్యక్తులు కూడా నాకే కావాలి అంటూ పార్టీ పెద్దలకు తలనొప్పులు తీసుకువచ్చారని పార్టీలో గుసగుసలు వినవస్తున్నాయి. ఎంపీ డి కె అరుణకు విశ్వాసపాత్రుడైన ఓ కౌన్సిలర్ కోసం సిట్టింగ్ కౌన్సిలర్ తన సీటును త్యాగం చేశారు. ఆ కోణంలో ఆలోచిస్తే ఎంపీ ఆశీర్వాదం ఆ త్యాగమూర్తికే ఉండొచ్చేమో అన్న సమాచారం గట్టిగానే వినిపిస్తుంది. మరో వార్డు సిట్టింగ్ కౌన్సిలర్ ఈసారి కూడా గెలుపే ఖాయమైనప్పటికీ చైర్మన్ అభ్యర్థికి తన సామాజిక వర్గ వార్డుకు చెందిన టిక్కెట్టును త్యాగం చేయడంతో చైర్మన్ మనసులో తనకి రావచ్చనే ఆశాభావం తనలోనే దాచుకున్నప్పటికీ బహిరంగంగా చెప్పలేకపోతున్నాడని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవంతా ఒక ఎత్తైతే, కౌన్సిలర్ టికెట్లు దక్కించుకొని భంగపడి ఓడిపోయిన వ్యక్తులు కూడా మాకంటే మాకే కావాలని ముసుగులో గుద్దులాటలు నడుస్తున్నట్లు పార్టీలోనే కొందరు నాయకులు చెప్పుకొచ్చారు. ఇందులో కూడా లోకల్ లీడర్ వారి వారి అనయాయులకు ఇచ్చేందుకై సన్నాహాలు చేస్తున్నారన్న సమాచారం వినిపిస్తున్నప్పటికీ 16వ తేదీ నాడు కో ఆప్షన్ ఎన్నిక సమయంలో ఉత్కంఠగా సాగినప్పటికీ ఈ చదరంగంలో పావులు అటు ఇటు కదలడంతో వాయిదా పడింది. ఈ కో.. కో.. లో ఆప్షన్ ఎవరికో ఈ ఉత్కంఠకు మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. బిజెపి పార్టీలోని ఈ చదరంగం త్యాగాలు చేసిన ఆ కౌన్సిలర్లకా, పైసా పలుకుబడి ఉన్న వ్యక్తులకా, లేక జెండాలు మోస్తూ ఇప్పటికీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న మరికొందరు ఆశావాహులకా..? అనేది వేచి చూడాల్సిన పరిస్థితి నారాయణపేట మున్సిపాలిటీలో నెలకొని ఉంది.

# నేటి ఉప ఎన్నికకు పటిష్ట బందోబస్తు

డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్17 (నినాదం):** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. గతంలో బీజేపీ అభ్యర్థి మరణం కారణంగా ఈ వార్డులో ఎన్నికలు రద్దు కాగా, ఈ నెల 18వ తేదీ శనివారం తిరిగి ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ చందాపూర్ లో ఒక లొకేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అక్కడ మొత్తం 1,452 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు 30 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బందోబస్తులో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు చేసిన డీఎస్పీ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పోలింగ్ బూత్ పరిసరాల్లో శాంతి భద్రతలు కాపాడాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా నిఘా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల పరిధిలో ఎవరూ గుంపులుగా చేరకుండా చూడాలని, చందాపూర్‌లో సెక్షన్ (144 ఎతీజూఎ) 163 దీచీూూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. డిఎస్పి తో పాటు మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎస్సై 2 రేవతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 17( నినాదం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన కార్యక్రమాలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఆయా సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సంబంధిత వార్డెన్ లతో కలెక్టర్ చర్చించారు. ఆయా వసతి గృహాల్లో వసతికి మించి విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నిధులతో సంక్షేమ వసతి గృహాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20న మొదటి రోజు ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 21న వసతి గృహాలలో ఉండి వెళ్లిన విద్యార్థులకు మండల స్థాయిలో కెరీర్ గైడెన్స్ పై కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 22న ఆయా వసతి గృహాలలో నీటి వసతి, విద్యుత్, సీసీ కెమెరాలు, పెయింటింగ్, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర మైనర్ రిపేర్ లను చేయించేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 23న పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈనెల 24న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై ఇంటర్ చదివిన విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఏటీసీ వద్దకు తీసుకెళ్లి ఎంప్లాయిమెంట్ జనరేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 25న ఉమ్మడి జిల్లా స్థాయిలో అచ్చంపేట వద్ద వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుండగా, గద్వాల కలెక్టరేట్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ, ఆరోగ్యంపై అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 26న మండల స్థాయిలో పెద్ద గ్రామపంచాయతీలలో బడిబాట అవగాహన, ఇతర కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిడబ్ల్యుఓ సునంద, ఇతర అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో విషాదం... ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**కోదాడ,ఏప్రిల్ 17(నినాదం):** కోదాడ పట్టణంలో ఓ ప్రైవేట్ కళాశాలలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న లెక్ష అనే విద్యార్థిని కళాశాల హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం. సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావడానికి కళాశాలకు వచ్చిన రోజే ఈ ఘటన జరగడం మరింత కలచివేసింది. గమనించిన కళాశాల సిబ్బంది వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన విద్యార్థినిది మేళ్లచెరువు మండలం గా తెలుస్తుంది. ఈ ఘటనతో విద్యార్థిని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా బుక్ ఎగ్జిబిషన్



**మధిర, ఏప్రిల్ 17 (నినాదం):** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుక్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో పఠన శక్తిని పెంపొందించేందుకు, వివిధ భాగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందించేందుకు, ఈ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ఎగ్జిబిషన్లో సాహిత్యం, విజ్ఞానం, సాంకేతికత, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తదితర విభాగాలకు చెందిన అనేక పుస్తకాలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం రవీంద్రారెడ్డి ప్రారంభించి పుస్తకాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. పుస్తకాలు మనకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని ఆయన తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ మేడం కూడా విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలను చదవాలని, అవి వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని సూచించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ బుక్ ఎగ్జిబిషన్ సందర్శించి, తమకు అవసరమైన పుస్తకాలపై ఆసక్తి చూపారు. అధ్యాపకులు విద్యార్థులకు పుస్తకాల ఎంపికలో మార్గ నిర్దేశం చేసి, చదువుపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించారు. అధ్యాపకేతర సిబ్బంది కూడా కార్యక్రమం నిర్వహణలో తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి లైబ్రేరియన్ డా. ఎస్ ఇందిరా, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి సుజాత, అధ్యాపకులు డా. కె. రామకృష్ణ, డా. వి నాగరాజు, పి శ్రీనివాస్, పి. లక్ష్మి నారాయణ, పి మాధురి, ఎస్. హారిక, కే వెంకటేష్, షేక్ ఇమ్రాన్, ఎస్ జ్యోతి, మరియు అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవి మాల్ షాపింగ్‌లో పనిచేస్తున్న

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యం

రేణుక అక్షరం మహిళ మండలిఆరోపణ



**మణుగూరు ఏప్రిల్ 17 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రముఖ వస్త్ర జీవి మాల్ షాపింగ్ లో పనిచేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, స్థానిక రేణుక అక్షరం మహిళా మండలి ఆరోపించింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ...... మణుగూరు పట్టణంలో వస్త్ర, కిరాణా, పెట్రోల్ బంకులతో పాటు వివిధ వ్యాపార రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చెల్లించడం లేదని వారు ఆరోపించారు. కార్మికుల చట్టాలు ప్రకారం జీతాలు ఇవ్వకపోవడంతో పాటు పని గంటలు పెంచి వారి శ్రమను దోసుకుంటున్నట్లు ఇదే విషయంపై స్థానిక లేబర్ ఆఫీసర్ పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. అంతేకాకుండా ఓవర్ టైం పని చేయించుకుంటూ కేవలం ఒక మస్టర్ మాత్రమే ఇస్తూ వారిని మోసం చేస్తున్నట్లు వారు ఆరోపించారు. అంతేకాకుండా వస్త్ర షాపుల్లో పనిచేస్తున్న అనేకమంది మహిళలు పని చేసే సమయంలో సుమారు 12 గంటల పైగా నిలబడే పనిచేయడం వల్ల వాళ్లు ఆరోగ్యం దెబ్బతింటుందని ఆరోపించారు. కార్మికుల బాగోగులు వారి ఆరోగ్య సమస్యలపై వస్త్ర యాజమాన్యం అశ్రద్ధ వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై పని నుంచి తొలగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో అతిపెద్ద షాపింగ్ మాల్గా పేరు ఉన్న జీవి మాల్ లో యాజమాన్యంతీరుపై మహిళా సంఘాలు తీవ్ర ఆరోపణ వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు పని చేయించుకుంటూ కేవలం నెలకు 7000 రూపాయల నుండి 8000 వరకు మాత్రమే జీతాలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నట్లుగా ఆరోపించారు. కార్మికుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని బడా వ్యాపారులు పెట్రోల్ బంకుల్లో కిరాణా షాపుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా నిలువు దోపిడీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక లేబర్ ఆఫీసర్ మణుగూరులో అన్ని షాపులు హోటల్స్ పెట్రోల్ బంక్స్ లో పనిచేస్తున్న కార్మికుల పని విధానాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే కార్మికుల పక్షాన సుదీర్ఘ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఇదే విషయంపై మణుగూరు లో ఉన్న లేబర్ ఆఫీసర్ కి మెమోరెండ సమర్పించి కార్మికులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## నారాయణ పాఠశాలలో

# ఘనంగా తల్లిదండ్రుల పాదపూజోత్సవం





**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో అమ్మకు వందనం అనే కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నమని పాఠశాల ప్రిన్సిపాల్ రజని కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి, వారి గొప్పతనాన్ని తెలిపారు. నారాయణ విద్యాసంస్థలు చదువుతో పాటు తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. జియం గోపాల్ రెడ్డి, డి జియం రమణరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఏజియం శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆడినేటర్స్ రాకేష్, అజీమా, కల్పన, డీన్ సంతోష్, ఏఓ నవీన్, వైస్ ప్రిన్సిపాల్స్ శైలజ, శ్రావంతి పాఠశాల ఉపాధ్యాముని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**నూతనకల్,ఏప్రిల్ 17(నినాదం):** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం తాళ్ళసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు టీజీఈజేఏసి పిలుపు మేరకు నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలు, పిఆర్సి ని అమలు చేయాలని పెండింగ్ బిల్లును ఒకే దఫా చెల్లించి నూతన హెల్త్ కార్డు మంజూరు సీపీఎస్ ను రద్దు చేయడం లాంటి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు అయినా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి అయినా,ఐక్య పోరాట ఉద్యమాల పరిష్కారం మార్గమని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాహార్తితో అల్లాడుతున్న ప్రజలు

అధికారుల నిర్లక్ష్యంతో నెల రోజులుగా

మూతపడ్డ ఆర్వో ప్లాంట్



**మణుగూరు ఏప్రిల్ 17 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో కొండాయిగూడెం ప్రాంతంలో ఏర్పాటుచేసిన ఆరో ప్లాంట్ నెలరోజులుగా మూతపడటంతో, త్రాగునీరు లభించక దాహార్తితో గ్రామ ప్రజలు అల్లాడుతున్నారు. అసలే వేసవి ఎండలు భగభగ మండుతున్నాయి. పక్కనే గోదావరి ఉన్న నదిలో నీరు ఎండిపోవడంతో, త్రాగినీరుకి గ్రామ ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. సింగరేణి అనుబంధం గ్రామాలైన రామన్జారం, కొండాయిగూడెం గ్రామాలను అనుసంధానం చేస్తూ సింగరేణి సంస్థ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసింది. కానీ ఆ ప్లాంట్ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మరమ్మత్తులు నోచుకోకపోవడంతో ఆరో ప్లాంట్ నెలరోజులుగా మూత పడింది అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో త్రాగునీటి లభించగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రామాంజరం ,కొండయ్య గూడెం గ్రామస్తులు, సింగరేణి యాజమాన్యం మరి స్థానిక అధికారులు నిర్లక్ష్యం బహిర్గతం అవుతుందని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. నిర్వాసిత గ్రామాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాల పట్ల సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉండటంతో ఆర్వో ప్లాంట్ మూత పడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సామాజిక బాధ్యతతో ఏర్పాటు చేసిన ఈ త్రాగునీటి శుద్ధి కేంద్రం గంటకు 250 లీటర్ల నీటిని అందించే సామర్థ్యం కలిగి ఉందని వారు పేర్కొన్నారు. కానీ వేసవి సీజన్ ఆరంభమై ఎండలు భగభగ మండిపోతున్న త్రాగినీరు లభించక రెండు గ్రామాల్లో నాని అవస్థలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాంకేతిక లోపం పేరుతో నెల రోజులుగా మూతపడ్డ ఆర్వో ప్లాంట్ కి రిపేర్లు కూడచేయకుండా ఉండటం సింగరేణి అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఆర్ఓ ప్లాంట్ క్రింద 300 కుటుంబాలకు ఉపయోగపడే ప్లాంటుకు ఎలాంటి మరమత్తులు లేకుండా అలంకాయప్రాయంగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. ఇదే సమస్యను సింగరేణి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లినఎలాంటి స్పందన లేకపోవడంతో ఆర్వో ప్లాంట్ మూత పడిందని వారు పేర్కొంటున్నారు. సింగరేణి సంస్థ ప్రజల సంక్షేమం కోసం హెచ్చిస్తున్న నిధులు నిజంగా ప్రజల ఉపయోగపడుతున్నాయా, లేక కేవలం కాగితాలపైనే పరిమితం అవుతున్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నట్లు వారు పేర్కొన్నారు. త్రాగునీటి కోసం మహిళల కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొని ఉందని వారి పేర్కొన్నారు. రోజువారి అవసరాలకే నీళ్ళు దొరకడం కష్టంగా మారిందని, ఆర్ఓ ప్లాంట్ మూతపడటంతో త్రాగునీరు లభించక పోవడంతో నాన అవస్థలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి తక్షణమే ఆర్వో ప్లాంట్ కు మరమ్మత్తులు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. వేసవి కాలంలో త్రాగినీరు లభించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న, సింగరేణి అధికారులకు చీమకుట్టినట్టుగా కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరో ప్లాంట్కి మరమ్మతులు నిర్వహించి త్రాగినీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మద్యం మత్తులో యువకుల హల్చల్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17 (నినాదం) :** మద్యం మత్తులో ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై హల్చల్ సృష్టించిన సంఘటన నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతూ ముగ్గురు యువకులు హల్చల్ చేశారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో గల మెడికల్ కళాశాల వద్ద ఒక వాహనాన్ని తప్పించబోయి మరో వాహనాన్ని ఢీకొట్టారు దీంతో కారు ముందు భాగం ధ్వంసం అయింది. కారు యజమాని వందకు డయల్ చేసి జరిగిన సంఘటన గురించి తెలపగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బ్రీత్ అనాలసిస్ చెక్ చేశారు ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తికి 545 పాయింట్లు చూపించడంతో స్వల్ప గాయాలైన ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు.

# మంచాల చంద్రమౌళికి 'దళిత రత్న' పురస్కారం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 17 (నినాదం):** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి లో అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామానికి చెందిన మంచాల చంద్రమౌళికి ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా వంగర అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. దళిత హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న చంద్రమౌళికి ఈ అవార్డు రావడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
18 ఏప్రిల్
2026

# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ.. ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### డీఎస్పీ రవీందర్ రెడ్డి



**అశ్వాపురం, ఏప్రిల్ 17 (నినాదం):** శుక్రవారం అశ్వాపురం పోలీస్ కార్యాలయంలో సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం ట్రాఫిక్ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వ్యక్తి తమ ప్రాణ భద్రత కోసం స్వయంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా యువత అధిక వేగంతో వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ వినియోగాన్ని నిర్లక్ష్యం చేయడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలవుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పట్టించుకోకపోవడం, రోడ్డు నిబంధనలు ఉల్లంఘించడం వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయడం వంటి అలవాట్లు పూర్తిగా మానుకోవాలని హెచ్చరించారు. రోడ్డు మీద ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో నడుచుకుంటూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెంపు అత్యంత అవసరమని, విద్యార్థులు యువత ముందుండి సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ సభ్యుల భద్రత కోసం జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారితో రోడ్డు భద్రత నియమాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలి, అధిక వేగాన్ని నివారించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలి, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా ప్రాణ నష్టం తగ్గించవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎస్సై రాజేష్, స్థానిక సర్పంచ్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు భద్రత అనేది నియమం మాత్రమే కాదు, జీవన విధానం... మన జాగ్రత్తే మన కుటుంబానికి రక్షణ" అని సీఐ అశోక్ రెడ్డి పేర్కొన్నారు..

# సిద్ధం సిద్ధం.. సమ్మెకు సిద్ధం

### ఆర్టీసీ జేఏసీ పిలుపు



**హుజురాబాద్, ఏప్రిల్ 17(నినాదం):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో కార్మిక సమస్యల పరిష్కారం కోసం జేఏసీ పిలుపు మేరకు ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హుజురాబాద్ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించి తమ ఆందోళనకు మద్దతు తెలిపారు."బస్సుపయ్య నై చలేగా" అంటూ నినాదాలు చేస్తూ కార్మికులు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వివిధ సమస్యలపై ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుందని జేఏసీ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిపోలో జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ పరిశీలకులుగా మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్ వ్యవహరించనున్నారు. కమిటీ చైర్మన్‌గా టీఎస్ సింగ్, వైస్ చైర్మన్‌గా ఎం. రమేష్, కన్వీనర్‌గా కె. అశోక్ బాబు నియమితులయ్యారు.అలాగే సభ్యులుగా ఎస్. కిషోర్, జి. రమేష్, పి.ఎస్. రెడ్డి, కో-కన్వీనర్లుగా డి. ఐలయ్య, ఏ. శ్రీనివాస్, కేసీ పాణి, ఏవీ భాస్కర్, ఏ. జోష్న, బి. స్రవంతి, జీ. వనజ రెడ్డి, ఈ.ఆర్. రావు, ఆర్. కిషోర్, టి. శ్రీనివాస్, బి. రవీందర్, వి. శ్రీలత, ఎస్. రవీందర్రావు తదితరులు ఎన్నికయ్యారు.మీడియా కన్వీనర్‌గా బి. తిరుపతి, ప్రచార కార్యదర్శులుగా కె. కిషోర్, ఎం. అశోక్, సంస్కృతిక కార్యదర్శులుగా ఎస్. సంపత్, టి. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న సమ్మెకు అన్ని డిపోలు సిద్ధంగా ఉండాలని, కార్మికులు ఐక్యంగా పోరాటంలో పాల్గొనాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు.

## రోడ్ సేఫ్టీపై అవగాహన స్కిట్

### అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా ప్రజల్లో చైతన్యం




**భీమదేవరపల్లి, ఏప్రిల్ 17 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని వంగర గ్రామంలో వంగర ఎస్సై దివ్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు అర్థవంతమైన స్కిట్‌ను ప్రదర్శించారు. 4వ దశ "అరైవ్ అలైవ్" క్యాంపెయిన్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ స్కిట్ ద్వారా రహదారులపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, జాగ్రత్తలు గురించి గ్రామస్తులకు వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదం సంభవించిన తర్వాత వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, గాయపడిన వారికి సహాయం చేయాల్సిన విధానం గురించి ప్రదర్శన ద్వారా స్పష్టంగా తెలియజేశారు. ప్రత్యేకంగా "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించి, ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంటలో సరైన వైద్య సహాయం అందిస్తే ప్రాణాలు రక్షించవచ్చని తెలియజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహ్-వీ పథకం గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులు ట్రాఫిక్ నియమాలు పాటించడం, రహదారిపై అప్రమత్తంగా ఉండడం, అత్యవసర పరిస్థితుల్లో ఇతరులకు సహాయం చేయడం వంటి విషయాలపై స్పష్టమైన అవగాహన పొందారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించండి

### మేడ్చల్ జిల్లా టిజిఆర్ఎస్ వి.కార్యదర్శి కాశి రామ్.



**జవహర్ నగర్, ఏప్రిల్ 17 (నినాదం):** ప్రభుత్వ ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మేడ్చల్ జిల్లా టిజిఆర్ ఎస్ వి కార్యదర్శి పిలుపుమేరకు కాప్రా మండల తాసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్ జిల్లా టిజిఆర్ఎస్ వి కార్యదర్శి కాశిరాం ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాశీరాం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ హెల్త్ పాలసీ పెన్షన్లకు హెల్త్ కార్డ్స్ జారీ చేయాలని అన్నారు. పిఆర్సిని ప్రకటించకుండా తాత్సారం చేయవద్దని 61 ఏళ్లు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, గిరిధర్, స్వర్ణలత, సత్యనారాయణ, చక్రధర్, సురేష్, స్వామి, సంతోష్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతంలో మోర్చాల పాత్ర కీలకం

### యువ మోర్చా అధ్యక్షుడిగా తూర్పాటి శంకర్

### వివిధ మోర్చాలను ప్రకటించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం) :** బిజెపి పార్టీ బలోపేతంలో మోర్చాల పాత్ర కీలకమని పార్టీకి వీరు వెన్నెముక లాంటి వారిని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణానికి చెందిన వివిధ మోర్చాల నాయకులను ఆయన ప్రకటించారు. యువ మోర్చ అధ్యక్షులుగా తూర్పాటి శంకర్, కిసాన్ మోర్చ అధ్యక్షు లుగా ఆకుల పోచయ్య, మహిళా మోర్చ అధ్యక్షులుగా చుక్కల గంగాభవాని, ఓబిసి మోర్చ అధ్యక్షులుగా శ్రీవర్ది ప్రవీణ్, ఎస్సీ మోర్చ పుల్లూరి ప్రశాంత్, ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా లోకిని రాజేష్, మైనారిటీ మోర్చ అధ్యక్షులుగా ఎండీ నసీరుద్దీన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ, ఎన్నికైన నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మోర్చాల నుండి కీలకపాత్ర వహించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. మీకు అండగా బిజెపి పార్టీ ఉంటుందని ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి పార్టీ పటిష్టతకు భంగం కలగకుండా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని వారికి తెలిపారు. అనంతరం ఎన్నికైన మోర్చా నాయకులు మాట్లాడుతూ, క్రమశిక్షణ గల పార్టీలో మాకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ అభ్యున్నతి కొరకు పాటు పడతామని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. మా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి పలు వినతులతో ఎమ్మెల్యేను కలిసిన మొండికుంట సర్పంచ్

ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు వినతి

ప్రాజెక్టు ప్రభావితులకు న్యాయం కోరింపు

సర్పంచ్ మర్రి సంధ్య



**అశ్వాపురం, ఏప్రిల్ 17 (నినాదం):** పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు నివాసంలో శుక్రవారం అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. బి.జి. కొత్తూరు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన పేలుళ్ల వల్ల దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు కోరారు. ప్రాజెక్టు కారణంగా తమ గ్రామానికి చెందిన రైతులు సుమారు 102 ఎకరాల భూమి కోల్పోయారని, ప్రస్తుతం వ్యవసాయం చేయడానికి భూములు లేక పక్క గ్రామాల్లో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. కనీస నివాస సౌకర్యం కూడా లేకపోవడంతో మొండికుంట గ్రామానికి అధికంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అభ్యర్థించారు.అలాగే గ్రామపంచాయతీ ప్రధాన రహదారి ఇరువైపులా అర్ధాంతరంగా నిలిచిపోయిన డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలనీ, కొత్తగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టాలని కోరారు.ఈ అంశాలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేసి అవసరమైన పనులకు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్, వార్డు సభ్యుడు ఆకిటి సిద్ధార్థ రెడ్డి, గ్రామస్తులు కొల్లు ఉప్పల్ రెడ్డి, పూజల రవి, మర్రి శంభారెడ్డి, తెల్లం కాంతారావు, పూణెం మల్లయ్య, పూణెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను అవమానించిన బీజేపీ ఎంపీపై నిరసన

### తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలి: జేఏసీ



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 60 సంవత్సరాల సుదీర్ఘ తెలంగాణ పోరాటం, సుమారు 1200 మంది అమరుల త్యాగాలు, అంబేద్కర్ ప్రతిపాదించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3, అలాగే సోనియా గాంధీ సహకారం, సుష్మా స్వరాజ్ ప్రోత్సాహంతో పార్లమెంటులో మెజార్టీ ఎంపీల మద్దతుతో తెలంగాణ రాష్ట్రం చట్టబద్ధంగా ఏర్పడిందని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ సమయంలో, బీజేపీకి చెందిన కొంత మంది ఎంపీలు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. ఇదే సమయంలో పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతుండగా, ఇప్పటికే చట్టరూపం దాల్చిన తెలంగాణ అంశాన్ని ప్రస్తావించడం సమంజసం కాదని విమర్శించారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు ఈ అంశంపై మౌనం వహించడం కూడా ఖండనీయమని, ఇది ఇతర రాష్ట్రాల ఎంపీల వ్యాఖ్యలకు మద్దతుగా భావించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎంపీపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అతని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, మండల జేఏసీ చైర్మన్ దేగల సారయ్య, అఖిలపక్ష నాయకులు కొలుగూరి రాజు, మండల సురేందర్, జక్కుల అనిల్, మాడుగుల అశోక్, డబ్బా శంకర్, రేణిగుంట్ల బిక్షపతి, రచ్చ సంపత్, దస్తరి ఉమామహేశ్వర్, బేరె యాదగిరి, మాడుగుల పోచయ్య, అంబాల రాజు, ఒగ్గె శేఖర్, చల్లూరు భాస్కర్, ఆదరి రమేష్, మార్పాటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్



**కొల్చారం ఏప్రిల్ 17 ( నినాదం) :** రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేదు. కనుక పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.

**తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు**

- జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.
- రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.
- హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి.
- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.
- 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.
- పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.
- గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు,కొల్చారం మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,తపస్ నాయకులు మరియు ౧+జు జీూజ నాయకులు పాల్గొన్నారు.


## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ 75 లక్షలు



**మల్యాల, ఏప్రిల్ 17( నినాదం):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో శుక్రవారం ఆలయ ఈవో అంజనా రెడ్డి పర్యవేక్షణలో హుండీలో లెక్కించారు. 17 రోజుల గాను భక్తులు స్వామివారికి చెల్లించిన నగదు రూపాయలు 75 లక్షల 2వేల 126 సమకూరినట్లు ఈవో వివరించారు .ఈ సందర్భంగా ఏఈవో హరిహర నాథ్ ,స్థానాచార్యులు కపిందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, పర్యవేక్షకులు సునీల్, ఏసి రాజమౌళి, ఏఎస్ఐ శ్రీనివాస్, లలిత సేవా ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ అన్నల సంక్షేమం కోసమే కాటమయ్య రక్షణ కిట్లు

### కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన సర్పంచ్ కొండ అర్జున్



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం) :** వావిలాల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో గీత కార్మికుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కాటమయ్య రక్షణ' కిట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జమ్మికుంట ఎక్సైజ్ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొని, వావిలాల చుట్టుపక్కల గ్రామాల గీత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన అత్యాధునిక రక్షణ కిట్ల ను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా ఈ కిట్లు కార్మికులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని, ప్రతి ఒక్కరూ వీటిని విధిగా ఉపయోగించాలని సూచించారు.గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ, గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ గీత కార్మికులందరూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ గౌడ సంఘం పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గీత కార్మికులు పాల్గొన్నారు.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి


టీజేఎస్ మహిళా నేత అరికిల్ల స్రవంతి డిమాండ్

తెలంగాణ బీజేపీ ఎంపీ లు నోరు తెరువాలి



**జమ్మికుంట ఏప్రిల్ 17 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంపై అవగాహన లేకుండా తప్పుడు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ జన సమితి (టి.జే.ఎస్) మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి అన్నారు. కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆమె విమర్శించారు. ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,దానిపై అపోహలు కలిగించే విధంగా మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనేది తెలంగాణ ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని గుర్తుచేశారు. అలాంటి చారిత్రాత్మక ఉద్యమాన్ని తక్కువ చేసి చూపే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.అలాగే, పార్లమెంట్‌లో ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పటికీ వాటిని కేంద్రం ఖండించకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో సుష్మా స్వరాజ్, ఎం. వెంకయ్య నాయుడు వంటి ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకోకుండా ప్రస్తుత బీజేపీ నాయకులు వ్యవహరించడం సరైంది కాదన్నారు.ఈ అంశం తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు తెరవకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.డీలిమిటేషన్ అంశంపై స్పందిస్తూ, జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగే విధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అరికిల్ల స్రవంతి కోరారు.

## దామరగిద్దలో న్యూట్రిషన్ హెల్త్ క్యాంప్ ప్రారంభం



**చేవెళ్ల ఏప్రిల్ 17 (నినాదం):** ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాని 9వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు అన్నారు. శుక్రవారం దామరగిద్ద గ్రామంలో న్యూట్రిషన్ హెల్త్ ఆయుర్వేద క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య పరీక్షలు అందించడమే న్యూట్రిషన్ హెల్త్ క్యాంప్ లక్ష్యమని తెలిపారు. కేవలం రూ.200కే 39 రకాల కంప్యూటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంప్ శనివారం కూడా కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాల వెంక టయ్య, దొడ్డి సత్తయ్య, అక్నాపురం నర్సింలు, దొడ్డి మల్లేష్, ఎర్రవల్లి శంకరయ్య, బోడ పవన్, బోడ ప్రకాష్ పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
18 ఏప్రిల్ 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## తెలంగాణ ప్రజలకు బిజెపి ఎంపీ తేజస్వి సూర్య బహిరంగ క్షమాపణ చెప్పాలి

### లేదంటే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ ఎంపీల ఇండ్లను ముట్టడిస్తాం

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనారాయణ హెచ్చరిక

**ఎల్ బినగర్, ఏప్రిల్ 17(నినాదం) :** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్, పాకిస్తాన్ విభజనతో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఎల్బీనగర్ లోని శ్రీకాంతాచారి విగ్రహం నుండి ఎల్బీనగర్ చౌరస్తా వరకు తేజస్వి సూర్య కు వ్యతిరేకంగా నినాదాలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమానించిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం వేలాదిమంది, యువత త్యాగాల ఫలితంగా రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన తెలంగాణ రాష్టాన్ని విద్వేషపూరిత విభజనతో పోల్చడం తెలంగాణ అమరుల త్యాగాలను అవమానించడమేనని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజలను అవమానించేలా తేజస్వి సూర్య మాట్లాడుతుంటే తెలంగాణ బీజేపీ ఎంపీ లు స్పందించకపోవడం దారుణం అన్నారు. తెలంగాణ పై బీజేపీ ద్వంద వైఖరికి ఇది నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్టం, తెలంగాణ అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిందన్నారు, అలాంటి తెలంగాణ ను కించపరిచే విధంగా ఎవరు మాట్లాడిన ఊరుకునే ప్రసక్తే లేదని కాచం సత్యనారాయణ హెచ్చరించారు.ఇప్పటికైనా బీజేపీ అధిష్టానం, తెలంగాణ బీజేపీ ఎంపీలు స్పందించి వెంటనే తేజస్వి సూర్య తో క్షమాపణ చెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములోవేలాది మంది ఉద్యమకారులతో కలిసి తెలంగాణ బీజేపీ ఎంపీల ఇండ్ల ముట్టడి కార్యక్రమం చేపడుతామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం నాయకులు రామ్ నరసింహ గౌడ్, బీరెల్లి వెంకట్ రెడ్డి,ఉప్పల శ్రవణ్ కుమార్, కొత్త రవి,కొండ శ్రీనివాస్, పిడికిలి రాజు,సల్వా చారి,శ్రీధర్,కృష్ణ గుప్తా,అరుణ్ గౌడ్,పద్మ కృష్ణ, డి. వెంకటేష్, మల్లేష్, శ్రవణ్ రెడ్డి, జగదీశ్,శ్రీరాములు, వెంకట్ రెడ్డి, బాలరాజు గౌడ్, అశోక్ చారి, పరమేశ్వర్, కొండల్, రామకృష్ణ రెడ్డి, ఎండీ జాహెద్, టీ. మోహన్,ఎన్ రమేష్, మల్లేష్,కొండయ్య, జగన్, పిల్లి వెంకటేష్, మల్లేష్ యాదవ్, హరిబాబు, యాదగిరి, పబ్బ శ్రీనివాస్ గౌడ్, పబ్బ శేఖర్ గౌడ్, రాములు, శివ కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటేష్ కుమార్, జయ శ్రీనివాస్ గౌడ్, వీరస్వామి, బాలస్వామి, సోమ శ్రీరాములు, మల్లేష్, శ్యామ్ సుందర్ గౌడ్, కార్తీక్ చారి, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవే నా ధ్యేయం

### ప్రముఖ యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, ఏప్రిల్ 17(నినాదం):** చిన్నకోడూరు మండల కేంద్రంలో కుందే తిరుపతి బీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు, మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు వరంగా మారుతున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణే అసలైన అభివృద్ధి అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## దర్గా మసీద్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించండి



**కొడంగల్, ఏప్రిల్ 17(నినాదం)**
కొడంగల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దర్గా, మసీద్ ల అభివృద్ధి కి 125కోట్ల నిధులు మంజూరు చేయాలని ముస్లిం మైనారిటీ నాయకులు శుక్రవారం కడ అధికారి వెంకట్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలో చారిత్రాత్మక దర్గా, మసీద్ లు ఉన్నాయని, మరమ్మతులకు నోచుకోవడం లేదని లేఖలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం




**అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం):** ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించనున్నట్లు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. అల్వాల్ సర్కిల్2 డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్లు మరియు ఎంటమాలజిస్ట్ విభాగం వారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ వ్యాధుల నివారణకు అట్లా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిసరాల పరిశుభ్రతముఖ్య ఉద్దేశ్యము పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ,నీటి నిల్వలను తొలగించి, దోమల ఉత్పత్తిని అరికట్టడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో డి ఈ ఈ సత్యనారాయణ, ఏఈ సమీర్, ఎంటమాలజిస్ట్ సూపర్వైజర్లు వేలు ,గణేష్ ,రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యేను కలిసిన మొండికుంట సర్పంచ్

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు వినతి

**అశ్వాపురం, ఏప్రిల్ 17 (నినాదం):** పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు నివాసంలో శుక్రవారం అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు.బి.జి. కొత్తూరు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన పేలుళ్ల వల్ల దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు కోరారు. ప్రాజెక్టు కారణంగా తమ



గ్రామానికి చెందిన రైతులు సుమారు 102 ఎకరాల భూమి కోల్పోయారని, ప్రస్తుతం వ్యవసాయం చేయడానికి భూములు లేక పక్క గ్రామాల్లో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. కనీస నివాస సౌకర్యం కూడా లేకపోవడంతో మొండికుంట గ్రామానికి అధికంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అభ్యర్థించారు.అలాగే గ్రామపంచాయతీ ప్రధాన రహదారి ఇరువైపులా అర్ధాంతరంగా నిలిచిపోయిన డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని, కొత్తగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టాలని కోరారు.ఈ అంశాలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేసి అవసరమైన పనులకు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్, వార్డు సభ్యుడు ఆకిటి సిద్ధార్థ రెడ్డి, గ్రామస్తులు కొల్లు ఉప్పల్ రెడ్డి, పూజల రవి, మర్రి శంభారెడ్డి, తెల్లం కాంతారావు, పూణెం మల్లయ్య, పూణెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- నల్లబెల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన -- ప్రభుత్వంపై ఆగ్రహం
- జూన్ 2లోపు పిఆర్‌సి అమలు



**నల్లబెల్లి, ఏప్రిల్ 17 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టి జే ఏసి) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టీజీ ఈజేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు.నిరసన సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం చేస్తోందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పి ఆర్ సి అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, హెల్త్ కార్డుల అమలు వంటి అంశాలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిపిఎస్ విధానం కారణంగా భవిష్యత్ భద్రతపై ఉద్యోగుల్లో ఆందోళన పెరుగుతోందని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయకపోవడంఅన్యాయమని విమర్శించారు.జూన్ 2 నాటికి పిఆర్సి(పే రివిజన్ కమిషన్) అమలు చేయాలిపెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలి,మే 1 నుండి హెల్త్ కార్డు అమలు చేయాలి. సిపిఎస్ రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి,ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నల్లబెల్లి మండల తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ నాయకులు తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. పి ఆర్ టి యు టిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, భానోత్ కృష్ణ, డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందుల గోవర్ధన్, పూజారి రవి, యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ రాజిరెడ్డి, కె. అశోక్, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు దస్రు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండలానికి చెందిన వంద మందికి పైగాఉపాధ్యాయులు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో “బలమేళ ”



**సిద్దిపేట ఏప్రిల్ 17(నినాదం):** సిద్దిపేట పట్టణ పరిధిలోని కళ్ళకుంట కాలనీ గాడిచర్లపల్లి అంగన్వాడి కేంద్రంలలో బాలల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించే లక్ష్యంతో బలమేళ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన పోషకాహారంపై ప్రత్యేకంగా వివరించారు. అంగన్వాడి సిబ్బంది పిల్లలకు సమతుల్య ఆహారం, శుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అలాగే పిల్లల బరువు, ఎత్తు కొలతలు తీసి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ, బాల్యంలో సరైన పోషకాహారం అందితేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు లలిత, వినోద, భాగ్యలక్ష్మి, అరుణ, జ్యోతి, యమున తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్లపై తహసీల్దార్‌కు వినతిపత్రం




**నల్లబెల్లి, ఏప్రిల్ 17 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి గళమెత్తారు. ఈరోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో టీజీఈజెఎసి తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రెవిన్యూ అసోసియేషన్ కమిటీల పిలుపు మేరకు పలు డిమాండ్ల సాధన కోసం మండల తహసీల్దార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, తమకు సంబంధించిన సమస్యలు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన హెల్త్ స్కీమ్ (హెచ్ఎస్) పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న జిపిఎస్ విధానం ఉద్యోగులకు భద్రత కల్పించలేదని, భవిష్యత్తు ఆర్థిక భరోసా కోసం ఓ పి ఎస్ నే ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు (డి ఎ)ను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీఅమలులో ఆలస్యం చేయకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల జీపీఓ కమిటీ అధ్యక్షులు, సదానందం జీపీఓలు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సంపత్ , చామంతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## బోళ్ల అభిరామ్ స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు






- బొల్లోనిపల్లి బస్టాండ్ సెంటర్లో ప్రారంభం -- ప్రజలకు తాగునీటి సౌకర్యం
- మండలం సేవా కార్యక్రమాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపు

**నల్లబెల్లి, ఏప్రిల్ 17 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలనే ఉద్దేశంతో బొల్లోనిపల్లి బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కీర్తిశేషులు బోళ్ల అభిరామ్ జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని గ్రామ ఉపసర్పంచ్ బోళ్ల సర్వేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం విశేషం.ఈ చలివేంద్రాన్ని అర్చనపల్లి గ్రామ సర్పంచ్ సిద్ధ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత వేసవి కాలంలో తాగునీరు అందించడం అత్యంత సేవామూర్తిగా భావించాల్సిన విషయమని తెలిపారు.గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కీర్తిశేషుల జ్ఞాపకార్థం ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వారి సేవా భావాన్ని నిలబెట్టినట్లవుతుందని అన్నారు.వేసవి కాలంలో బస్టాండ్ ప్రాంతాల్లో ప్రయాణికులకు తాగునీటి కొరత ఎక్కువగా ఉండటంతో, అందరికీ ఉచితంగా చల్లని నీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యగా గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. వార్డ్ మెంబర్లు బిక్కనూరి పెంబర్తి శ్రీనివాస్, భూమ సురేష్‌తో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదిగల జనాభా శాతానికి అనుగుణంగా 11శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ డిమాండ్



**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం):** కుల గణన నివేదికతో మంద కృష్ణ మాదిగ వాదనలు నిజమయ్యాయని నేతల వ్యాఖ్య తెలంగాణలో మాదిగల జనాభా శాతం 10 నుంచి 11 శాతం మధ్య ఉందని కుల గణన నివేదిక స్పష్టం చేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ గణాంకాల ప్రకారం ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. గతంలో 9 శాతం రిజర్వేషన్ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ సూచించిన విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. తాజా కుల గణన నివేదికతో మాదిగల జనాభా స్పష్టంగా బయటపడిందని, ఇప్పుడు అయినా ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగల జనాభాకు తక్కువగా రిజర్వేషన్లు మంజూరు చేయడాన్ని సమర్థించినవారిపై తీవ్ర విమర్శలు చేశారు. అలాంటి నిర్ణయాలు సమాజానికి నష్టం చేశాయని, ప్రస్తుతం వచ్చిన గణాంకాలు వారి వాదనలను ఖండిస్తున్నాయని అన్నారు. కుల గణన ప్రకారం మాదిగలు జనాభాలోనే కాకుండా దినసరి కూలీలు, భూమిలేని పేదలలో కూడా అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇది వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని సూచిస్తోందని తెలిపారు. మాదిగల పేదరికాన్ని తగ్గించేందుకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ భూములను పంచాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు 11 శాతం వాటా కల్పించాలని, శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభ వంటి వేదికల్లో సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల కమిటీలో మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, దీనిని మాదిగ సమాజానికి లభించిన గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో రేణుకుంట్ల సాగర్ మాదిగ, ఏంఎస్పి రాష్ట్ర నాయకులు,తునికి వసంత్ మాదిగ ఏంఎస్పి జిల్లా అధ్యక్షులు,చెంచాల నవీన్ మాదిగ ఏంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు,దండు అంజయ్య మాదిగ ఏంఎస్పి జిల్లా అధికారప్రతినిధి, కొత్తూరి రాజన్న మాదిగ ఏంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు,తడగొండ శంకర్ మాదిగ ఏంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి,కనకం అంజి బాబు మాదిగ ఏంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,గడ్డం కొమురక్క మాదిగ,దండు వరలక్ష్మి మాదిగ,బొద్దుల వాణి మాదిగ,ఎలుకపెల్లి పౌలు మాదిగ,కథ మల్లయ్య మాదిగ,అంబాలా మధునయ్య మాదిగ,అలువాలా సంపత్ మాదిగ,మోరే అరుణ్ మాదిగ,బోయిని శ్రీనివాస్ మాదిగ,తాటిపెల్లి సంపత్ మాదిగ, అలువాలా అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే యువతకు బలం వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ధారావత్ హర్ష నాయక్



**అశ్వాపురం,ఏప్రిల్ 17(నినాదం):** అశ్వాపురం మండలం తుర్రంవారిగూడెం గ్రామంలో యువతను క్రీడల వైపు దారితీసే అభినందనీయ చర్య చోటుచేసుకుంది. గ్రామ ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ తన సొంత ఖర్చులతో యువకులకు క్రికెట్ బ్యాట్ అందజేసి క్రీడలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగించి క్రమశిక్షణను నేర్పుతాయని తెలిపారు. గ్రామం నుండి ప్రతిభావంతమైన క్రీడాకారులు ఎదగాలని తన ఆకాంక్షగా పేర్కొన్నారు.ఉప సర్పంచ్ హర్ష నాయక్ అందించిన ప్రోత్సాహానికి గ్రామ యువకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తమ క్రీడా ఆసక్తిని గుర్తించి అవసరమైన సామగ్రిని అందించడాన్ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో బాధవత్ నరేష్, జగదీష్, వాసు, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే ఈ చర్య ఆదర్శంగా నిలుస్తోంది.

శనివారం, తెలంగాణ
18 ఏప్రిల్ 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అమీన్పూర్‌లో ఎస్టీపీ నిర్మాణం వద్దు

### పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి

### జనావాసాల మధ్య మురుగునీటి ప్లాంట్ పెట్టి ప్రజల ప్రాణాలు తీస్తారా?

### ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే అమీన్పూర్ ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం



**అమీన్పూర్, ఏప్రిల్ 17,(నినాదం) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని సర్వే నెంబర్ 993లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణంపై అమీన్పూర్ మున్సిపల్ 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నివాసాల మధ్య ఇలాంటి కాలుష్య కారక ప్లాంట్లను ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం నివాసయోగ్యం కాకుండా పోతుందని ఆమె మండిపడ్డారు.

**అనారోగ్యానికి అమీన్పూర్‌ను వేదిక చేస్తారా?**
ఈ సందర్భంగా కల్పన ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "అమీన్పూర్ ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి భూములే ముఖ్యమా?" అని సూటిగా ప్రశ్నించారు. సుమారు 60 నుండి 70 మీటర్ల ఎత్తులో ఉన్న గుట్టల ప్రాంతంలో ఎస్టీపీని నిర్మించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని నిలదీశారు. ఎత్తైన ప్రదేశంలో మురుగునీటిని శుద్ధి చేయడం వల్ల పరిసర ప్రాంతాలైన అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల ప్రజలు దుర్వాసనతో ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, దీనివల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వస్తాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

**అమీన్పూర్ ప్రజల పరిస్థితి ఏమిటి?**
"డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి అమీన్పూర్ కావాలి, మున్సిపాలిటీ చెత్తాచెదారం వేసే డంపింగ్ యార్డ్ కు అమీన్పూర్ కావాలి, ఇప్పుడు మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంట్ కూడా మా అమీన్పూర్‌లోనే పెట్టాలా?" అని ఆమె అధికారులను, ప్రజాప్రతినిధులను గట్టిగా డిమాండ్ చేశారు. విలువైన ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాల్సింది పోయి, ఇలాంటి కాలుష్య ప్రాజెక్టులకు కేటాయించడం దారుణమని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే ఈ ఎస్టీపీ నిర్మాణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ ప్లాంట్‌ను రామచంద్రాపురం లేదా పటాన్చెరు ప్రాంతాలకు తరలించాలని సూచించారు.

**కలెక్టర్ గారు పునరాలోచించాలి..**
ప్రపంచవ్యాప్తంగా బయోడైవర్సిటీ గుర్తింపు పొందిన అమీన్పూర్ చెరువు నేడు కాలుష్యంతో మురికి కూపంగా మారిందని, దానిని బాగు చేయడం పక్కన పెట్టి కొత్తగా ఎస్టీపీ పేరిట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం సరికాదని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి ఈ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా పనులు కొనసాగిస్తే, అమీన్పూర్ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని కల్పన ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు.

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

### కొమ్ము అశోక్ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం):** జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కొమ్ము అశోక్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ కొమ్ము అశోక్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహారించాడని కొనియాడారు. ఉద్యమంలో విద్యార్థులను సమీకరించి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు చేసాడని తెలిపారు. నాయకత్వ లక్షణాలు వున్న కొమ్ము అశోక్ కు ఉపాధ్యక్ష పదవి రావడం సంతోషమన్నారు. .బీజేపీ జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన ఉద్యమించి పార్టీ పటిస్టానికి కృష చేయాలని, సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మోడెమ్ రాజు,పోడేటి అనిల్, బూర్గుపల్లి రాము, రామిడి శ్రీకాంత్ రెడ్డి,మహ్మద్ అంజద్, చల్లూరి ప్రభాకర్, జిల్లెల్ల రాజశేఖర్ రెడ్ట్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ-ఉద్యోగ పెన్షనర్ల సమస్యలపై నిరసనకు భారీ స్పందన



**పాలేరు ఏప్రిల్ 17( నినాదం):** కూసుమంచి మండలంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు,పెన్షనర్లు, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రాష్ట్ర టీజీఇజేఏసీ,ఇచ్చిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా, కూసుమంచి మండల టీజీ ఈజేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కి పలు ప్రధాన డిమాండ్లతో మెమోరాండం సమర్పించారు.

**ప్రధాన డిమాండ్లు:**
1. రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్‌ను వెంటనే విడుదల చేసి అమలు చేయాలి.
2. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13,000 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి, పెన్షనర్లకు మరియు ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించాలి.
3. ఉద్యోగులు, పెన్షనర్లందరికీ ఆరోగ్య కార్డులను వెంటనే మంజూరు చేసి, కొత్త ఈహెస్ పథకాన్ని మే 1వ తేదీ నుండి అమలు చేయాలి.
4. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్,సీపీస్.ను రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ ఓ.పి.ఎస్ ను పునరుద్ధరించాలి. అలాగే 01-09-2004కు ముందు నోటిఫికేషన్ పొందిన ఉద్యోగులకు ఓ పి.ఎస్ అమలు చేయాలి.

ఇవి కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న 64 ప్రధాన సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీ ఈ.జేఏసీ, నాయకులు రాయల వీరస్వామి, శీలం ఆంజనేయులు, మండవ నరసయ్య, బద్రు, ఎం సతీష్, సిహెచ్ శ్రీనివాస్, యాకయ్య మరియు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టీపీ ప్లాంట్ వద్దు.. ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడొద్దు!

### ప్రభుత్వ నిర్ణయంపై విరుచుకుపడ్డ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

### కలెక్టర్ స్పందించకుంటే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక





**అమీన్‌పూర్, ఏప్రిల్ 17,(నినాదం):** అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని సర్వే నెంబర్ 993లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణంపై స్థానిక ప్రజలు, నాయకులు సమరశంఖం పూరించారు. ఈ ప్లాంట్ వల్ల భవిష్యత్తులో ప్రజలు ఇక్కడ నివసించే పరిస్థితి ఉండదని, ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన లేవనెత్తిన ప్రధానాంశాలు: ఇసుక బాయ్ వాగు నుండి సుమారు 60-70 మీటర్ల ఎత్తులో ఉన్న గుట్టల ప్రాంతంలో ఎస్టీపీని నిర్మించడం ఏ రకమైన ఇంజనీరింగ్? ఎత్తులో ప్లాంట్ కడితే వచ్చే దుర్వాసన, కాలుష్యం గాలి ద్వారా అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఇది ప్రజలను అనారోగ్యానికి గురిచేయడమే" అని పాండురంగారెడ్డి మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, డంపింగ్ యార్డ్, ఇప్పుడు ఎస్టీపీ.. ఇలా ప్రతిదానికీ అమీన్‌పూర్ భూములనే కేటాయిస్తే, ఇక్కడ నివసించే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పనులు ఆపకపోవడం ప్రభుత్వ మొండివైఖరికి నిదర్శనమని బిఆర్ఎస్ నేతలు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ.. బయోడైవర్సిటీ ప్రాంతంగా ఉన్న అమీన్‌పూర్‌లో పెద్ద చెరువును కాపాడటం చేతకాని ప్రభుత్వం, నివాసాల మధ్య ప్లాంట్ పెట్టడం దారుణమన్నారు. దీనివల్ల:కేఎస్ఆర్ కాలనీ, రావుస్ కాలనీ, సాయిరాం ఎన్క్లేవ్, రూపశ్రీ కౌంటీ ఎస్ఎస్ హోమ్స్, ద్వారకా అపార్ట్‌మెంట్స్ వంటి అనేక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పనులను నిలిపివేయాలని, లేనిపక్షంలో అన్ని కాలనీల ప్రజలను ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు ఏ.ఎస్.రావు, లక్ష్మణ్, నర్సింహులు, రాజబాబు, రాజేష్, సుబ్బారావు, సంతోష్, సందీప్, విజయ్, మల్లేష్, నరేష్, ప్రశాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతతో మెరుగైన వేతన ఒప్పందం





- సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**చేగుంట, ఏప్రిల్ 17 (నినాదం ):** సిఐటియు చొరవ కార్మికుల ఐక్యమత్యం ద్వారా మెరుగైన వేతన ఒప్పందం సాధ్యమైందని సిఐటియు జిల్లా కార్యదర్శి, ఏ.మల్లేశం అన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలం చిన్న శివనూరు, శివారులోని నియాపోలి పరిశ్రమ కార్మికుల వేతన ఒప్పందం పై, డిప్యూటీ కమిషనర్, ఆఫ్ లేబర్ సంగారెడ్డి వద్ద శుక్రవారం నాడు, సంతకాలు పూర్తి అయిన సందర్భంగా ఏ.మల్లేశం మాట్లాడినారు. కార్మికుల వేతన ఒప్పందం, గడువు 2026 మార్చి 31 తో పూర్తి కాగా ఏప్రిల్ నెలలో యాజమాన్యం తో, ఏప్రిల్ 12 వ తేదీన వేతన ఒప్పందం పై, చర్చలు జరిగినాయన్నారు. ఆ ఒప్పందం ప్రకారం కార్మికులకు, నెలకు, గరిష్టంగా 7080 రూపాయలు, కనిష్టంగా 6000 రూపాయల వేతనం పెంపుదల, నెలకు 30 రూపాయల సర్వీస్, వెయిటేజ్, 1982 సిరీస్ ప్రకారం వి.డి. ఏ 7 రూపాయల నుండి 8 రూపాయలకు, పెంపుదల, ముగ్గురు క్యాజువల్ కార్మికులను, పెర్మనెంట్ చేయడం కోసం ఒప్పందం కుదిరిందన్నారు. జిల్లా లో చాలా పరిశ్రమల్లో, నెలల తరబడి, చర్చలు జరిగే సాంప్రదాయం, ఉండగా సిఐటియు ఒకే దఫా చర్చలు, చేసి ఒప్పందం చేయడం జిల్లాలోనే రికార్డు అన్నారు. ఇది కేవలం సిఐటియు నిజాయితీ, కార్మికుల ఐక్యమత్యం, తోనే సాధ్యం అయిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల, ఒక వైపు 12 గం.ల పని విధానం, ఉన్న కార్మికుల్నే కాంట్రాక్ట్ కార్మికులు గా, మారుస్తుంటే ఉన్న క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసే చరిత్ర సిఐటియు దె, అని ఏ.మల్లేశం అన్నారు.జిల్లాలో అనేక పరిశ్రమల్లో ఎప్పుడో నిర్ణయించిన కనీస వేతనాలు, అమలు చేయకపోవడం, ఇ.ఎస్. ఐ, పి.ఎఫ్, బోనస్ లాంటి సౌకర్యాలు, కల్పించడం లేదని, ఏ.మల్లేశం అన్నారు. కేంద్రం ప్రభుత్వం పాత చట్టాలను, రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకురావడం, ద్వారా ప్రైవేట్ యాజమాన్యాలు, మరింత రెచ్చి పోయి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, తీవ్రంగా దుయ్యబట్టారు. హక్కుల కోసం, యూనియన్స్ ఏర్పాటు, చేసుకుని పోరాడటమే అంతిమ పరిష్కారం అని అన్నారు.పోరాడే కార్మికులకు సిఐటియు, పూర్తి అండగా నిలుస్తుందని, అన్నారు.వేతన ఒప్పందం పై యజమ్యం, తరపున పరిశ్రమ పార్టనర్ దక్షిత్ మోర్, ప్రతినిధి ఆదర్శ్, నియాపోలి ఇండస్ట్రీస్, ఎంప్లాయిస్, యూనియన్ సిఐటియు, తరపున సిఐటియు జిల్లా కార్యదర్శి, ఆ యూనియన్ అధ్యక్షులు, ఏ.మల్లేశం ,ప్రధాన కార్యదర్శి కె.నవీన్, ఉపాధ్యక్షులు మురళి గౌడ్, సహాయ కార్యదర్శి, మహేష్, కోశాధికారి శేఖర్, కార్మిక శాఖ, తరపున డిప్యూటీ కమిషనర్, ఆఫ్ లేబర్ రవీందర్ రెడ్డి, సంతకాలు చేశారు. ఐ.డి యాక్ట్ 12(3)ప్రకారం ఈ వేతన ఒప్పందం కాల పరిమితి 2026 ఏప్రిల్ 1 నుండి 2029 మార్చి 31 వరకు ఉంటుందన్నారు.

## కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించిన నాగరాజు



**పాలేరు ఏప్రిల్ 17( నినాదం):** తెలంగాణ ఏర్పాటుపై లోక్‌సభలో డిలిమిటేషన్ బిల్లుపై జరిగిన చర్చలో, తెలంగాణ ఏర్పాటును బ్రిటిష్ వారు భారత్-పాకిస్థాన్‌ను విభజించినట్లుగా ఉందని కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఖండించారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర విభజనను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..లోక్ సభ సాక్షిగా ఆయన మాట్లాడిన మాటల తెలంగాణ సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు..తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మాటలను తేజస్వి సూర్య వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**ధర్మారం ఏప్రిల్ 17 (నినాదం):** ఖిలవనపర్తి గ్రామ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక మరియు గోడ పత్రిక తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ సంక్షేమ మరియు వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతులమీదుగా ఆవిష్కరణ చే సారు. అలాగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో ధర్మారం మండల మార్కెట్ చైర్మన్ రూప్ల నాయక్, జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్త నర్సింహులు, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి , ఖిలవనపర్తి గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య, ఉపసర్పంచ్ మోతె కావ్య - వెంకటేష్ వార్డు సభ్యులు రేగుల హరీష్, తోడేటి సాగర్, పాలగాని వనిత -రాజమల్లు, ఆలయ ఈ. ఓ కోస్నా కాంతరెడ్డి,ఆలయ చైర్మన్ పోలుదాసరి సంతోష్, ధర్మకర్తలు సాగంటి సంతోష్, జంగిలి రాజు, సెర్ల శ్రీనివాస్, జక్కుల మానస - సంతోష్ మరియు సాగంటి కొండయ్య,కీసరి స్వామి,గుర్రాల శ్రీనివాస్,జంగిలి సంతోష్, గుడికందుల సురేష్,మూల ప్రదీప్, ఆలయ అర్చకులు గరిమిళ్ల రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యం చెప్పాల్సింది తల్లిదండ్రులే..



**పాలేరు ఏప్రిల్ 17( నినాదం)** నేలకొండపల్లి పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే,అవి జీవితం కాదని విద్యార్థులు ఖచ్చితంగా గ్రహించాలి. ఒక్కసారి ఫెయిలైనంత మాత్రాన జీవితం ముగిసిపోయినట్లుకాదు సప్లిమెంటరీ పరీక్షల ద్వారా తిరిగి విజయం సాధించే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విద్యార్థులు మర్చిపోకూడదు. ఫెయిల్ అయిన విద్యార్థులకు తల్లిదండ్రులు వెన్నంటి ఉండి ధైర్యం చెప్పాలి. కోపగించడం దీనికి పరిష్కారం కాదు. దాని వల్ల వారు అర్థంలేని నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంది. ప్రభుత్వం కూడా విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి, ఆందోళన లేదా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ధైర్యం చెప్పడానికి, కౌన్సెలింగ్ అందించడానికి ప్రభుత్వాలు పలు హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచాయి. విద్యార్థులు ఈ నంబర్లకు ఫోన్ చేసి ఎటువంటి మొహమాటం లేకుండా తమ సమస్యలను చెప్పుకోవచ్చు.

**ప్రధానమైన హెల్ప్‌లైన్ నంబర్లు..**
1800-425-2428: కెరియర్ పేరెంట్స్ మరియు పరీక్షలు భయం పోగొట్టటానికి తొమ్మిదవ తరగతి నుండి పన్నెండవ వ తరగతి విద్యార్థులకు
1098: పిల్లలకు అత్యవసర సహాయం కౌన్సిలింగ్ మరియు రక్షణ కోసం 24 గంటలు పనిచేసే ఉచిత నెంబర్
14416: ఒత్తిడి ఆందోళన మరియు డిప్రెషన్ తో బాధపడే విద్యార్థులకు 24 గంటలు ఉచిత కౌన్సిలింగ్ సేవలు అందించాలని ఉత్తమ విద్యా సేవ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు అన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు




**ఎల్ బినగర్, ఏప్రిల్ 17(నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన రూ.150 కోట్ల కుంభకోణాన్ని సాహసోపేతంగా బయటపెట్టిన రామకృష్ణారెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం అత్యంత విచారకరమని, ఆయన మృతి వెనుక ఉన్న వాస్తవాల పై వెంటనే విచారణ జరిపించాలి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం రామకృష్ణారెడ్డి నివాసానికి బిజెపి ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు చేరుకొని రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన జరిగిన అవినీతి, కుంభకోణాన్ని సాహసోపేతంగా బయటపెట్టిన రామకృష్ణారెడ్డి తన నివాసంలోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం అత్యంత విచారకరమని భారతీయ జనతా పార్టీ అంకితభావం గల నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ కష్ట కాలంలో రామకృష్ణారెడ్డి కుటుంబానికి, కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర శాఖ సంపూర్ణంగా అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీసేలా అత్యంత పారదర్శకమైన విచారణ జరిపించి తీరాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు నివాళులర్పించారు.

## నర్మెట్ట గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సన్మానం



**సిద్దిపేట ఏప్రిల్ 17(నినాదం):** సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామానికి చెందిన నలుమాల నవిన్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతిష్టాత్మకమైన "దళిత రత్న" పురస్కారాన్ని అందుకోవడం నర్మేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ నలుమాల నవిన్ చిన్న వయసులోనే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చేర్యాల మల్లేశం, కట్ట ఎల్లయ్య వేల్పుల నర్సింలు ,ముడికే పర్షరాములు, బోదాసు కనకయ్య, నార్లపురం రాజు, వేల్పుల తిరుపతి మంకాల నర్సింలు, ముష్మీర్ పర్షరాములు లింగంపల్లి కిష్టయ్య, కట్ట శ్రీనివాస్, గట్టు బాలయ్య, చేర్యాల పర్షరాములు, నార్లపురం యాదగిరి బొజ్జ రమణతం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### టీజీ ఈ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు

## సమస్యలు పరిష్కరించాలి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన టీజీ ఈ జేఏసీ



**పాలేరు ఏప్రిల్ 17( నినాదం)** నేలకొండపల్లి టీజీ ఈ జెఏసి రాష్ట్ర పిలుపు మేరకు నేలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం సమస్యలు పరిష్కరించాలని కోసం విన్నది పత్రం సమర్పించారు ప్రధానమైన డిమాండ్ జూన్ రెండు వరకు పిఆర్సి ప్రకటించాలని పెండింగ్లో ఉన్న డిఏడిఆర్ లను ప్రకటించాలని ఈ హెచ్ ఎస్ కార్లను వెంటనే విడుదల చేసి మే ఒకటి నుండి అమలు చేయాలని పదవి విరమణ చేసిన ఉద్యోగస్తులను పించన్లను బెనిఫిట్ లను వెంటనే విడుదల చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల జేఏసీ తరఫునుండి టీఎస్ జిఆర్ ఈఏ నేలకొండపల్లి యూనియన్ అధ్యక్షులు ఈ రంగారావు మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య తాసిల్దార్ రాంప్రసాద్ ఆల్ పెన్షనర్స్ అధ్యక్షులు రామారావు టిఆర్టి అధ్యక్షులు టి సురేష్ యుటిఎఫ్ బండి పద్మ టి పి పిఎఫ్ నుండి గోవిందరావు ఎస్ జి పి ఏ టి రామారావు పాల్గొన్నారు.

